**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.20.08.2018.**

# <u>ఇళ్ళ దొంగతనానికి పాల్పడిన కేసులో నిందితునికి జైలు శిక్ష</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం.నెంబర్‌లు.895/2013 మరయియుఉ 899/2013 సెక్షన్ 457, 380 ఐ.పి.సి** కేసులలో నిందితుడైన విజయవాడ, భవానీపురానికి చెందిన సైయద్ దస్తగిరి అలియాస్ అబ్బాస్(27)కు ఈ రోజు అనగా ది.20.08.2018న ఛీఫ్ మెట్రోపాలిటన్ మోజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున నిందితునకు 25 రోజులు జైలు శిక్ష మరియు రూ.1,000 జరిమాన విధించడం జరిగింది.

విచారణలో...విజయవాడ, భవానీపురం, మసీదు రోడ్డు, కరకట్ట సమీపంలో నివాసం ఉండే మచ్చుపల్లి మహేష్(24)లు అను అతను ది.29.09.2013వ తేది రాత్రి సుమారు 09.30 గంటల సమయంలో తను ఉంటున్న ఇంటికి తాళాం వేసి తన బందువుల ఇంటికి వెళ్ళగా తిరిగి ఉదయం 6.30 గంటలకు ఇంటికి వచ్చి చూడగా ఇంటికి వేసిన తాళాంను పై నిందితుడు ఇరగకొట్టి ఇంటిలోని వీడియోకాన్ టి.వి మరియు ఫార్మీ సెల్‌ఫోన్‌ను దొంగిలించడం జరిగింది.

విజయవాడ, భవానీపురం మసీదు రోడ్డు, కరకట్ట సమీపంలో నివాసం ఉండే షేక్ సజన్‌బీ(24)లు అను ఆమె ది.29.09.2013వ తేది రాత్రి ఇంటికి తాళాం వేసి కాకాని దర్గాలో నిద్రచేసి రావడానికి వెళ్ళి తిరిగి, ది.30.09.2013వ తేది ఉదయం 8.00 గంటలకు ఇంటికి వచ్చి చూడగా ఇంటికి వేసిన తాళాంను పై నిందితుడు విరగకొట్టి ఇంటిలోని బంగారపు వస్తువులు మరియు వెండివస్తువులను దొంగిలించడం జరిగింది.

ఈ క్రమంలో భాదితులు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు భవానీపురం పోలీస్‌స్టేషన్ కేసులు నమోదు చేసి, సిసిఎస్ పోలీసు వారికి పంపగా సిసిఎస్ ఎస్.ఐ శ్రీ రెహమాన్ జాని గారు దర్యాప్తు చేసి నిందితుడిని అరెస్ట్ చేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన విజయవాడ, భవానీపురానికి చెందిన సైయద్ దస్తగిరి అలియాస్ అబ్బాస్(27)పై కేసు నిరూపించ బడటంతో, ఛీఫ్ మెట్రోపాలిటన్ మోజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీ భూపాల్ రెడ్డి గారు, ఈ రోజు అనగా ది.20.08.2018న నిందితునకు 25 రోజులు జైలు శిక్ష మరియు రూ.1,000 జరిమాన విధించడం జరిగింది.

---xx---